క్లుప్తంగా

కరాటే మాస్టర్‌కు అభినందన



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : కరాటే మాస్టర్ షేక్ ఇబ్రహీంను రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రంగనాయకులపేటలోని ఆయన కార్యాలయంలో బుధవారం సన్మానించారు. భారత్ వరల్డ్ రికార్డు సాధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆత్మీయ గీతం ఆవిష్కరణ



జ్ఞాపికలతో సంఘీయులు

నెల్లూరు(బృందావనం) : డొనీహాల్ సంగీత కళాకారులతో రూపొందించిన 'యావే' ఆధ్యాత్మిక గీతాన్ని మంగళవారం అర్ధరాత్రి వీఆర్సీ వద్ద ఉన్న బాప్టిస్టు చర్చి డొనీహాల్లో ఆవిష్కరించారు. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ కె.శ్యాంసన్‌కుమార్ గీతాన్ని ఆవిష్కరించారు. గుర్రం సంధ్యా శ్యాంసన్ రచించిన గీతానికి పాస్టర్ ప్రశాంత్‌కుమార్ స్వరకల్పన చేశారు. ఇ.జగన్ మ్యూజిక్ అందించారు.

డొనీహాల్లో నాటక ప్రదర్శన



నెల్లూరు(బృందావనం) : బాప్టిస్టు చర్చి డొనీహాల్‌లో వాచ్‌నైట్ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా చర్చి యువజన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి 'అంతిమ దినాలు' నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. యూత్ డైరెక్టర్ సంజయ్, నాటిక డైరెక్టర్ గంటా మోజెస్ నిరంజన్ ఆధ్వర్యంలో ప్రదర్శన సాగింది. కార్యక్రమంలో సంఘ చైర్మన్ డి.సురేంద్ర, అనితారాయ్, కోశాధికారి విజయభాస్కర్, సంఘపెద్దలు పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు వినతి



నెల్లూరు(సెంట్రల్) : సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాజా రహమతుల్లా, కోలా కిరణ్ కోరారు. ఈ మేరకు నెల్లూరులో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకు బుధవారం వినతిపత్రం అందజేశామని తెలిపారు.

వృద్ధాశ్రమంలో వేడుకలు



నెల్లూరు సిటీ : బుజబుజ నెల్లూరు జైలు రోడ్డులోని వృద్ధుల ఆశ్రమంలో పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బుధవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కేక్ కట్ చేయించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు కోగిలి రమేష్‌రాజు, అధ్యక్షుడు ముని వెంకట సూర్య, సభ్యులు అమర్‌నాథ్, శ్రీకాంత్, శివయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇలవేల్పులకు ప్రణమిల్లి..



టౌన్ హాల్ వద్ద వినాయకస్వామి ఆలయంలో..



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



ప్రత్యేకాలంకరణలో రాజరాజేశ్వరి అమ్మవారు



విశేషాలంకారంలో రంగనాథుడు

- నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

నెల్లూరు (బృందావనం) : ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువైన స్వామివారికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. పద్మావతినగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు సాయినాథుడికి విశేష పూజలు జరిపించారు. ఈ సందర్భంగా సాయినామస్మరణతో మందిరం హోరెత్తింది. మందిరం మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి ఆధ్వర్యంలో అభిషేకాలు పూజలు నిర్వహించారు. అలాగే తీర్థ ప్రసాదాలు, సాయినాథుడి క్యాలెండర్లను భక్తులకు అందజేశారు. నగరంలోని చిల్డ్రన్స్‌పార్క్ వద్ద ఉన్న సాయిబాబా మందిరంలో, ట్రంకురోడ్డు గాంధీ బొమ్మ దగ్గర ఉన్న సాయిబాబా మందిరంలో భక్తులు విశేష పూజలు చేశారు.

రాజరాజేశ్వరి ఆలయంలో..

రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని బుధవారం అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ, అష్టలక్ష్మి అలంకారం కనుల పండువగా చేశారు. భక్తులు విశేషంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా మాధవయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కార్యక్రమాలను దేవస్థానం ఈఓ, జిల్లా దేవదాయాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, అర్చకుడు ఎస్.రఘురామమూర్తి పాల్గొన్నారు.

రంగనాథస్వామి దేవస్థానంలో..

నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో అధ్యయనోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. పగల్‌పత్తు ఉత్సవాల్లో భాగంగా స్వామి వారు వైకుంఠనాథ అవతారోత్సవంతో బుధవారం దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వెంకటేశ్వర్లు వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అద్దాల సాయిబాబా మందిరంలో..



సండే మార్కెట్ గాంధీ నగర్‌లో..



వివిధ రూపాల్లో గణనాథులు



చిల్డ్రన్స్‌పార్కు రోడ్డులోని సాయిబాబా మందిరంలో..



హారతి స్వీకరిస్తున్న భక్తులు



రాజరాజేశ్వరి దేవస్థానంలో..

రంగడి సేవలో మంత్రి ఆనం

నెల్లూరు(బృందావనం) : రంగనాయకులపేటలోని తల్పగిరి రంగనాథస్వామిని ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుటుంబసమేతంగా బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మంత్రి ఆనంకు జిల్లా దేవదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, దేవస్థానం ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో ఆహ్వానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఆనంకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ గంగాధర్



వివేకానంద వాకర్స్ ఆధ్వర్యంలో..

నెల్లూరు(అర్బన్) : రోడ్లు, రహదారుల శాఖ మినీస్టీరియల్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను బుధవారం నగరంలోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ గంగాధర్ ఆవిష్కరించి మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ఉద్యోగులు ప్రజలకు మంచి సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో ఆ శాఖ మినీస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మస్తానయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ మధు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

➡ నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్‌లో బుధవారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా కిమ్స్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాసరాజు పాల్గొని, క్యాలెండర్‌ను విడుదల చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతల అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి పొన్నం రవిచంద్ర, కోశాధికారి గోపినాథ్, గౌరవాధ్యక్షుడు మేకల నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

4న స్పోర్ట్స్ మీట్

నెల్లూరు(అర్బన్) : నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్‌లెవల్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్రరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4వ తేదీన నెల్లూరు డివిజన్‌కు సంబంధించి నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. అలాగే కందుకూరు డివిజన్‌కు సంబంధించి 6న కందుకూరులోని టీఆర్‌ఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల మైదానంలో స్పోర్ట్స్ మీట్ జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న జిల్లా యువత ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకు చేరుకుని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 15 నుంచి 29 ఏళ్లలోపు వారు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. యువకుల్లో వాలీబాల్, వంద మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్, మహిళలకు ఖోఖో, వంద మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్ పోటీలు ఉంటాయని, గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామన్నారు. వీరు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు అర్హులవుతారని వివరించారు.

డీఏఓకు సన్మానం



నెల్లూరు(సెంట్రల్) : జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి(డీఏఓ) సత్యవాణిని ఆమె కార్యాలయంలో అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రతినిధులు బుధవారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు అశ్వద్ధామ, జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ, అవ్వరు రామచంద్రయ్య, సోమా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంస్థలతో మెరుగైన సమాజం

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : సహకార సంస్థల ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మిద్దామని డీసీఓ గుర్రప్ప అన్నారు. నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న గుండ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సహకార సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఓ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించినట్లు వివరించారు. ఐక్యరాజ్య సమితి ఏర్పాటైనప్పటి నుంచి రెండు సార్లు(2012, 2025) మాత్రమే అంతర్జాతీయ సహకార సంవత్సరాలుగా ప్రకటించినట్లు వివరించారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక సామాజిక సాధికారత, పర్యావరణ పరిరక్షణ, ఉద్యోగాల కల్పన లక్ష్యాలను సాధించేలా 2030 విజన్ డాక్యుమెంటేషన్ రూపొందించినట్లు తెలియజేశారు. 'సహకారం ద్వారా సమృద్ధి' అనే నినాదంతో పీఏసీఎస్ సంఘాలు, డెయిరీ సంఘాలు, మత్స్యకార సహకార సంఘాల బలోపేతానికి వేగవంతంగా చర్యలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నెల్లూరు డివిజనల్ సహకార శాఖాధికారి సుధాభారతి, జిల్లా సహకార ఆడిట్ అధికారి తిరుపతయ్య, మునిప్రసాద్, గుండ్లపాళెం పీఏసీఎస్ సీఈఓ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీఓ గుర్రప్ప

బీటీఏ దినదర్శిని ఆవిష్కరణ



నెల్లూరు (టౌన్) : స్థానిక మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, వ్యవస్థాపకుడు రమణయ్య చేతుల మీదుగా ఆ సంఘ దిన దర్శినిని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం బీటీఏ పనిచేస్తోందన్నారు. ఉపాధ్యాయుల అభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో బీటీఏ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మణిసుబ్బు, ప్రసాద్, పల్లం వేణుగోపాల్, మాల్యాద్రి, రఘు, రియాజ్, ఎరుకలయ్య, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ కోలాహలం

నూతన సంవత్సర వేడుకలు నగరంలో అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి నగర వాసులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇళ్లల్లో, ప్రధాన కూడళ్లలో కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. యువత కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు. వేకువజామునే తమ ఇష్టదైవాలను దర్శించుకున్నారు. ఏడాదంతా మంచి జరగాలని వేడుకున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు



న్యూ ఇయర్ విషెస్ చెప్పేందుకు వచ్చిన నగర వాసులు



వీఆర్సీ సెంటర్‌లో..



పాటలు వింటూ డ్యాన్సులు చేస్తున్న యువత

ఏవీసీ సెంటర్ ప్రారంభం



బలరామిరెడ్డికి సత్కారం

నెల్లూరు(బృందావనం) : మూలాపేటలోని అన్నదేవుల గోవిందురెడ్డి సరస్వతీ సమాజం ప్రాంగణంలో పెన్షన్‌దారుల సౌకర్యార్థం ఏవీసీ సెంటర్‌ను జిల్లా ట్రెజరీ, అకౌంట్స్ అధికారి డి.గంగాద్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక సభ్యుడు, 94 ఏళ్ల బలరామిరెడ్డిని పాలకమండలి అధ్యక్షుడు మోపూరు పెంచలయ్య తదితరులు సన్మానించారు. అనంతరం గంగాద్రి మాట్లాడుతూ పెన్షన్‌దారులకు ప్రతి ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో లైఫ్ సర్టిఫికెట్(ఏవీసీ)లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఏటీఓ అహ్మద్, ఎస్టీఓలు అఫ్రోజ్‌బాషా, మోషే, యుగంధర్, శ్రీనివాసులు, మధు, కోశాధికారి వై.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్సీ కులగణనపై సోషల్ ఆడిట్

నెల్లూరురూరల్ : ఎస్సీ కులగణనకు సంబంధించి సోషల్ ఆడిట్ చేస్తామని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు కె.శోభారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ జనాభాకు సంబంధించిన వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించామని, సదరు జాబితాల పరిశీలనను 7వ తేదీ వరకు పొడిగించినట్లు వివరించారు.